REGD. NO. A. 18    విడి ప్రతి 0-20 న. పై.    శుక్రవారం 4-1-63

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ]    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    [ సంచిక 1

## పంజాబ్ మంత్రుల సంఖ్యలో కోత!



పిదనైనా సాహసంతో చేయడం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కే చెల్లుతుంది. ఆనాడు అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువమంది (31) మంత్రులను నియమించుకున్న వాడు శ్రీ కైరాన్. ఈనాడు ఆ సంఖ్యను 9 కి తగ్గించి మార్గదర్శకుడైనవాడూ శ్రీ కైరానే.

# ఒకవంక శాంతిజపం; మరోవైపు సమర సన్నాహం!

# నిన్నటి ప్రశాంత బౌద్ధభూమియైన టిబెట్ నేడు చైనా సైనికకేంద్రం!

ప్రకటన. కాని లడక్ నుండి చైనా ఒక్క అడుగు వెనుకకు వేసినట్లు మన ప్రభుత్వా నికి సమాచారం లేదు. నేఫాలోగూడా చైనా

—తొరవ 7 వ పేజీలో

## ఒడలు పులకరింపజేసే వలాంగ్ భారతవీరుల పోరాటగాధ

ఈ వారంలో క్రొత్తపరిణామాలేమీలేవు. చైనా మరొక బెదిరింపువ్యూహం మనకు పంపింది. ఆ బెదిరింపులు చైనా సహజ లక్షణమేనని, క్రొత్తవేమీకావని మన ప్రధాని చెప్పారు. 1962 సెప్టెంబరు 8 తేదిన వున్న ప్రదేశానికి పోవాలనే మన షరతును చైనా అంగీకరించలేదు. కాని వారి బెదిరింపును లొంగి మనం సంప్రతింపులకు అంగీకరించాలట! చైనా ప్రధాని ఢిల్లీకి రమ్మన్నా వస్తారట. యుద్ధ విరమణను తమ స్వేచ్ఛగా ప్రకటించినట్లు; మన ఆహ్వానంతో, ఆమోదంతో అవసరంలేకుండానే కావాలనే వచ్చి ఢిల్లీలో కూర్చున్నా కూర్చుంటారేమో! ఆ విధంగా జరిగితే ఏమిచేస్తారని పత్రికా విలేఖరులు ప్రధాని శ్రీ నెహ్రూ నడిగితే, వారు నూటిగా సమాధానం చెప్పలేదు. మన షరతును ఆమోదించకుండా, సిగ్గు విడచి, ఒకవేళ చైనా ప్రధాని భారత రాజధానికి వచ్చినా, ఆ విమానాన్ని దిగనీయకుండా పెకింగ్‌దారి చూపించడమొక్కటే మనం చేయదగినదని.

> తలకొక రూపాయి
>
> ఇంటికొక సిపాయి
>
> ఇదే
>
> నేడు మనకర్తవ్యం

చైనాతో మన సంఘర్షణ ఐదేళ్ళపాటు వుండవచ్చునని మన ప్రధాని అభిప్రాయం. ఈ లోగానే పరిష్కారం కావచ్చునని గూడా ఒకమూల ఆశ. ఏది ఏమైనా మన ప్రభుత్వం దీర్ఘకాల ప్రయత్నంలోనే వున్నది. 1962 సెప్టెంబరు 8 తేది షరతుకు మన ప్రభుత్వం కట్టుబడివుంది. దానికి ప్రస్తుతం పెకింగ్‌లో వున్న లంక ప్రధానమంత్రిణి శ్రీమతి బండారునాయకే చైనాచేత అంగీకరింప చేయగలిగితేనో, లేక చైనాయే స్వచ్ఛందంగా దానికి అంగీకరిస్తేనో సంప్రతింపులకు అవకాశముంటుంది. చైనావారి తాజా ప్రకటనను బట్టిగూడా అటువంటి సద్బుద్ధి దానికి కలిగే సూచనలు కనుపించవు.

నేఫాలో తవాంగ్ ప్రాంతం నుండి తప్ప, తక్కిన అన్ని ప్రాంతాలనుండి వైదొలగినట్లు చైనావార్తాసంస్థ వార్త. లడక్‌లోగూడా తాము కెప్పై రేఖకు తాము చేరినట్లు చైనా

# విద్యుచ్ఛక్తి కొరత: శ్రీశైలానికి షరతు: 24లక్షలు పన్ను గట్టే నిరుపేద నైజాం!

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వినియోగాల విషయంలో, అనేక రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిపోయింది. మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో పోల్చితే, వారి అభివృద్ధిలో మనంసాధించిన ప్రగతి సుమారు మూడోవంతుకు మాత్రమే దిగుతుంది. తలసరి[?]కం విషయంలోను, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వరకాల విషయంలోనూడా దాదాపు యిదేస్థితి.

ఆధునికయుగంలో అభివృద్ధికి సరియైన కొలబద్ద విద్యుచ్ఛక్తియే! విద్యుచ్ఛక్తి పుంజే అర్థికాభివృద్ధి అని తరసాధ్యంగాదని లెనిన్ మహాశయుడు యేనాడో ప్రవచించాడు. ఈ సూత్రాన్ని మన ప్రధాని నెహ్రూ కూడా అంగీకరించారు. విద్యుచ్ఛక్తిని, మానవశక్తిని సవ్యంగా సమ్మేళవింపచేయుటలో మనం సాధించలేని ప్రగతి అంటూ వుండదన్న గాంధిజీ అభిప్రాయాను సరిస్తూ మానవులు యంత్రాలకుగాక, యంత్రాలే మానవులకు లోబడివుండాలనే సూత్రాన్ని గూడా యిన్నాళ్లకు ప్రధానినెహ్రూ లింగా ఆమోదించారు.

కానీ మన రాష్ట్ర పాలకులుమాత్రం ఐదారేండ్లుగా విద్యుచ్ఛక్తి విస్తరణపథకాల విషయమే పట్టించుకోకుండా, తిరా దాహాల అయ్యేనంత పవిత్ర స్వేచ్ఛందుకు పూను కున్నారు. అన్నపూర్ణయింట్లో అన్నానికే గాక మంచినీటికిగూడా కరువైనంత పని అయింది.

గత ఐదారేండ్లుగా, విద్యుచ్ఛక్తి పథకాలు చెప్పుకోదగినంతగా అమలు జరగనందున ఉత్పత్తి స్తంభించి పోయింది. దాంతో ఉన్న విద్యుచ్ఛక్తినే పక్రమంగా, సంపూర్ణంగా, సత్ఫలిత సాధనకు వినియోగించుకోవలసిన తక్షణ అవసరం యేర్పడింది.

> **హైదరాబాదులేఖ**
>
> మా విలేఖరి

దాంతో 1963 నూతన సంవత్సరం విద్యుచ్ఛక్తి వాడకం దారులకు క్రొత్తఇక్కట్లు తెచ్చిపెట్టింది. కొత్తగా విద్యుచ్ఛక్తి కావాలనికోరే వారి యిండ్లకు యిప్పట్లో కనెక్షన్లు లభించవు. కొత్తగా నెలకొల్పే పరిశ్రమలకు కూడా విద్యుచ్ఛక్తి లభించడం అనుమానాస్పదమే. రాత్రి 9 గంటలనుండి పనిచేసే పద్ధతిలో కొత్తషాపులకు విద్యుచ్ఛక్తి సప్లయిచేసే విషయంమాత్రమే ఆలోచనలో వున్నదట. అలాంటియజమానులకు తెలుప, తెంపు కల్గించేందుకు, ప్రోత్సాహకరంగా, విద్యుచ్ఛక్తి రేట్లుకూడా తగ్గిస్తారట. కానీ చవుకగా ఇల్లు అద్దెకు దొరుకుతున్నది గదా అని మార్వాడంగ్రములు కాంతివనమాలే కొంపలలోకి, కప్పుకూలిపోయినదే బంగళాలలోకి, యెవరు ప్రవేశిస్తారు? అట్లే కేవలం రాత్రిపూటమాత్రమే పరిశ్రమలను నడుపదలుచుకుంటే, అనేక ఇబ్బందిక్కులను, క్లిష్ట సమస్యలను యీ కొత్త పారిశ్రామికులు యెదుర్కొనవలసి వుంటుంది. అందువల్ల యీ ఆకర్షణ యెలా పనిచేసేదీ చూడవలసి వుంటుంది.

విద్యుచ్ఛక్తి కోత, కేవసింగుల పుణ్యమా అంటూ, నగరంలో సినిమాలవేళలు మారిపోయాయి. ఇక రాత్రి రెండుజాములదాకా, మూడవజాముకూడా సినిమా ప్రదర్శనాలతోనే వెళ్లిపోతుంది. దీనితోడు ప్రతి రెండు వీధిదీపాలకు ఒకటి చొప్పున తగ్గించి వేయడంతో, పిక్ పాకెటంటు, సాహస ముసుగుతూరులకు మరింత అవకాశం లభిస్తుందేమో! పోలీసు పహరాహెచ్చు చేయకపోతే, అంధంలో అంధం అన్నట్లు కొత్త ప్రమాదాలు యెదుర్కొనవలసి వస్తుంది.

### శ్రీశైలంకు షరతు

దేశంలో యేర్పడిన అత్యంతరపరిస్థితి

—తొరవ 7 వ పేజీలో

Khatau Voil supports your structure



Rayavarapu Sankariah & Sons,

CLOTH MERCHANTS

TRUNK ROAD    Telephone: 138.    NELLORE.

**ANDHRA TUTORIAL COLLEGE**

*Mulapet - Nellore*

We are glad to report that 90% of our students who wrote the S S L C. Public Examination in Oct. 1962 got through. Students who have failed are advised to join the College without delay. Efficient Coaching is guaranteed for the 1963 March Exam. Ours is a reputed institution of long standing.

Seek your success here.

K. Rajaratnam B.A., L.T.,
Principal.

## నెల్లూరు సబ్ కోర్టులో

E P 60 of 61. O.S. 54 of 59.

[illegible]

బుద్ధి
చైతన్యానికి
రవి
కాఫీ
త్రాగండి

# జమీన్ రైతు

శ్రీ శుభకృత్ పుష్య శుద్ధ నవమి
శుక్రవారం 4-1-1963

## ముఖ్యమంత్రి హెచ్చరిక

గత 28 తేది నెల్లూరు బహిరంగ సభలో [illegible] ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేసిన హెచ్చరిక — [illegible]

[illegible]

## అట్టల ఫ్యాక్టరీ

(3-వ పేజీ చూడు)

[illegible]

## ఇదీ లోకవృత్తం

(3-వ పేజీ చూడు)

[illegible]

జమ్మావారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

మా డాక్టరు ప్రతినెలా వచ్చెదరు

| ప్రదేశం | తేది | సమయం : పగలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | 9 నుండి 12 గం॥ వరకు | [illegible] హోటల్ - [illegible] |
| నిజాంబాదు | 8 | 9 నుండి 12 గం॥ | [illegible] హోటల్ - [illegible] |
| హైదరాబాదు | 9 | 9 నుండి 12 గం॥ | [illegible] హోటల్ - [illegible] |
| తెనాలి | 12 | 9 నుండి 11 గం॥ వరకు | [illegible] |
| చీరాల | 13 | 3 నుండి 6 గం॥ వరకు | [illegible] |
| గుంటూరు | 14 | 9 నుండి 12 గం॥ వరకు | మెడికల్ స్టోర్సు - కొత్తపేట. |

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్సు
హిందుస్థానీ — గాంధీనగర్ పోస్టు — విజయవాడ-3.
బ్రాంచి : [illegible] - విజయనగరము.

### నాడు పాశ్చాత్యుల ప్రజాస్వామ్యాన్ని స్వీకరించలేదు:

### నేడు చైనా కమ్యూనిజాన్ని వరించడంలేదు

# గాలివాటమే పాక్ మతం!

## ఈసత్యాన్నిపాశ్చాత్యులచేతగ్రహింపజేయాలె

ఇంత వరకు జరిగిన చర్చలంతా అక్కడే వుండిరి-రావల్పిండిలో. ముఖ్యులైన అంగ్లో అమెరికన్లు హాజరైవుండిరి. వీరేమి తేల్చినట్లు?

మనలను తలమునకలుగా ముంచే ప్రయత్నం జరిగింది. జరగబోయేది పరాత్పరునికే ఎరుక.

సట్టు దవ్వుడుగా చైనావారితో కలసి పాక్‌వారు సరిహద్దు నిర్ణయం చేసుకున్నారు. అనగా, మనకూ వారికీ తగాదాగా వుండే భాగంలో, తగాదా తీరక పూర్వమే, ఆఖిలాసియాకు పరమశత్రువుగా పరిణమించిన చైనామనునితో మనభాయీ-భాయీ భావకువారు రాజీపడి గీతలు గీచారు. ఇందులో తమ ఆక్రమణలోవున్న భాగానికి సంబంధించే చేశారో, మన ఆక్రమణలోవున్నదానికి సంబంధించి కూడా చేశారో తెలియదు.

ఇప్పుడు పాశ్చాత్యశేఖరులేమంటారు?

చైనాద్రోహి అయినా, దానితో మనం కలహించివున్నప్పుడు మనతో ఫ్రెండ్‌గా వున్నందుకు రష్యా మెళకువతో ప్రవర్తించింది. కాని తన మిలిటరీ బ్రదర్సు మన రక్షణను తమ సంరక్షణగా ఎంచుకుని పాటుపడుతున్న సమయంలో పాకిస్తాన్ మన కొంపముంచే ప్రయత్నం చేసింది.

జనవరి 16 లోగా (ఢిల్లీ లో జరిగే ఇండియా-పాక్ చర్చలు జరిగేలోగా), రావల్పిండి చర్చల పర్యవసానంగా ఏమైనా కొంత ఆశాజనకమైన మార్పు కలగవచ్చునని లోకులు ఆశిస్తున్నారు.

మన తీర్పరిన ఈ సంకట సమయంలోనే తనవైరం ముగించుకోవలెనని పాక్‌వారి ఆశయం. అటువంటి సమయంలో అసలు వారితో మనకు రాజీకుదరడం అసంభవం అనే ధోరణిని మనం వెలిబుచ్చినాము.

కాని ఆంగ్లో - అమెరికనులు మనమిద్దరం ఒకటయ్యేదాకా నిద్రపోదలచుకోలేదు.

ఇందుకై కాశ్మీర్ సమస్య పరిష్కారం కావలెను. మమ్మలనడిగితే దీనికి మూడు మార్గాలున్నవి: 1. జనవాక్యం 2. తునితగవు 3. కలియుగలవు.

సాధారణంగా అంతా అనుకున్నదేమిటంటే, కాశ్మీరంలో ఆవైపు వారిదీ ఈవైపు మనదీ అయినట్లు అంగీకారం కుదరవలెను. అనగా పైనచెప్పిన మార్గాలలో రెండవ

> **ఇదీ లోకవృత్తం**
>
> ★★ లోకసంచారి ★★

దానిని ఆమోదించవల్లవుతుంది. ఇందులోని ప్రమాదంఏమంటే, రెండవభాగాన్ని కూడా కాజేయవలెనని వారికీ మనకూ అంతరంగమందువుండనే వుంటుంది. ఒక ముక్కను పోగొట్టుకున్నామని ఇద్దరికీ మనసులో బాధగావుంటుంది. అంతేగాక, శ్రీనగర్ నగరంలోని జర్మన్లవలె కాశ్మీరవాసులు రెండుముక్కలుగా ఎల్లకాలం వుండడానికి ఇష్టపడరు.

ఇక పైనచెప్పిన మొదటిఅంశం సంగతి పరిశీలింతాం. జనవాక్యం వలన మన ప్రభుత్వ సృష్టికరించిన ఆపాయాలున్నాగాలవు. కాని, మన దురదృష్టవశాత్తు మొదటి ప్రధాని, పిదప మన రావల్పిండి చర్చల ప్రతినిధి స్వర్ణసింగ్ జనవాక్యం విషయమై మన పక్షపడలను నడిలించారు.

పాక్‌వారు గట్టిగా దీనిమీదనే ఒత్తిడి చేస్తున్నారు.

ఇక మూడవఅంశం మిగిలింది కలియుగలవు. నిజంగా, ఇదే ఉభయతారకం. మనప్రధాని దానిని సూచించెను. తాను సూచించెనుగనక ఎదటివారు మన్నామన్నా పికమైనట్లు ఆగం చేస్తారనికూడా ఆయన తెల్పెను. అట్లే జరిగింది.

కాని, దూరదృష్టితో ఆలోచిస్తే, అంతరంగికంగాపాక్, ఇండియాసీమలంతమకిష్టం వచ్చినట్లు ఆర్థికంగా పురోగమిస్తూ, ఉమ్మడి విషయాలకు ఒక కలియుగలవు కేంద్రాన్ని స్థాపించుకోవలెను. కాశ్మీరాన్ని కూడా అట్టి కలియుగలవు కేంద్రం పాలించవలెను.

ఎన్ని మలుపుతిరిగినా, అఖరుకు కాశ్మీర్ సమస్యకు పరిష్కారం కలియుగలవు పెత్తనమే. ఇండియా-పాక్ సీమలుగల ఈ ఉపఖండం ఇండోపాకిస్తాన్ అనే పేరుతో మున్ముందు వర్ధిల్ల గలదు.

కుమారి ఫాతిమాజిన్నా సూచించినట్టి ప్రజాస్వామిక వాతావరణం పాకిస్తాన్‌లో ఏర్పడితే, అట్టి పరిణామానికి అనుకూల్యం ఏర్పడుతుంది.



గత 28వ తేదీ ముఖ్యమంత్రి నెల్లూరుకు వచ్చినపుడు టవున్‌పక్షంగా రక్షణ నిధిని సమర్పిస్తున్న మునిసిపల్ ఇన్‌చార్జిఛైర్మన్ శ్రీ బేజవాడ లక్ష్మణగుప్త. మంత్రి శ్రీ ఎ. సి., శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రభృతులుకూడా చిత్రంలో కలరు.

ఈలోగా పాశ్చాత్యశేఖరులే పెద్దౌదార్య మార్గాన్ని పాక్‌వారిచేత ఒప్పించగలరు.

మనదేశాన్ని ఒక్కదెబ్బన వికలంచేయు దానికి తోడ్పడిన చైనాయే ఇందుకూ తోడ్పడగలదని మా విశ్వాసము. చైనాతో ఇంత తొందరపడి పాక్‌వారు సరిహద్దు ఒప్పందం చేసుకుంటారని వారనుకోలేదు. దీనితో వారి పెంటగాన్, సియాటో ప్రాణాలు మంటగలిసినవి. ఏ కారణంవలన పాక్‌వారు పాశ్చాత్యుల పక్షాన చేరిరో, ఆ కారణం కోసమే చైనాపక్షాన వారిప్పుడు చేరి కూర్చున్నారు. నాడు వారు పాశ్చాత్యుల ప్రజాస్వామికాన్ని స్వీకరించలేదు, నేడు వారు చైనావారి కమ్యూనిజాన్ని స్వీకరించడం లేదు. గాలివాటమే వారిమతం.

ఈ సత్యాన్ని పాశ్చాత్యులు గ్రహించేటట్లుచేయడం ముఖ్యం. రాజీపడంటే దక్షులు, కుశాగ్రబుద్ధులు అవసరమైతే, యెట్లయినా పాక్‌వారితో రాజీపడవలసిందని మనమీద ఒత్తిడి తెస్తున్నారు.

మనం ఏవిషయంలోనూ బాండిరగా పరస్పరం ఆలోచించుకుని నడవడంలేదు. ప్రెసిడెంట్ ముఖ్యుడా, ప్రధాని ముఖ్యుడా అనేది మనకు ముఖ్యమైనది. మిగిలిన సంగతులన్నీ అల్పమైనవి.

మనకు మహా ఘనత వహించిన నాయకులెందరున్నా ఎందులోనూ మనకు పైనంగా పరిష్కార మార్గాలు కుదరడం లేదు. వైపరీత్యాలు, వితండాలు, ఆపే.

—కొరవ 2 వ పేజీలో

# 'నా నూతనవ్యామోహానికి అనుగుణమైన పరిశ్రమ'

## నెల్లూరు అట్టలఫ్యాక్టరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

నెల్లూరులో నెలకొల్పబడిన 'నెల్లూరు బోర్డ్స్' ఫ్యాక్టరీకి గత 28 వ తేది రాత్రి ప్రారంభోత్సవంచేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఈ అట్టలపరిశ్రమ అనువరి శ్రమంవల్ల తన నూతనవ్యామోహానికి అనుగుణంగా వున్నదన్నారు.

ప్రారంభోత్సవసభ ఫ్యాక్టరీ ప్రాంగణములో, విద్యుద్దీపకోటలో, మంగళవాద్యాల వర్షంలో, నయనానందకరంగా, హృదయరంజకంగా జరిగింది. మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు పూలమాలవేసి, ఐలవంతముగా శ్రీ బేజాల లక్ష్మీనరసారెడ్డిగారిని అధ్యక్షస్థానంలో ప్రతిష్ఠించారు. శ్రీ మాజీ చంద్రశేఖర రెడ్డి (అబ్బయ్యరెడ్డి) పుష్పాలతో పెద్దమాలతో ముఖ్యమంత్రి కంఠాన్ని అలంకరించారు. బోర్డ్సువారి స్వాగతపత్రాన్ని వేషంలో సర్వోదయాన్ని స్మరింపజేసే పాత కేంద్రనాయకుడు శ్రీ బేజవాడ చంద్రారెడ్డి చదివి సమర్పించారు. అందులో ఈ పరిశ్రమలో దక్షిణమండలమున తామే మొదటివారమని, మూడు 8 లక్షల పెట్టుబడితో నెలకొల్పబడిన ఈ ఫ్యాక్టరీ దినానికి 6 టన్నుల అట్టలను, అనగా సంవత్సరానికి 1500 టన్నులను ఉత్పత్తి చేయగలిగివున్నదని, యాంత్రిక సహాయంతో అరవెట్లు వస్తూ ఈ ప్రదేశ పెట్టి వుత్పత్తిని సంవత్సరానికి 2000 టన్నులకు పెంచే ప్రయత్నం చేస్తున్నామని అందులో వివరించారు. దీనిని పైలెట్ ప్రాజెక్టువిధానం క్రిందచేర్చింది, సెంట్రల్ బోర్డు వర్కింగ్ కాలుకు అనుబంధపరచినయెడల ఈ సంస్థ ఎంతో వృద్ధికి రాగలదనిచెప్తూ, అందుకు ముఖ్యమంత్రి సహాయాన్ని అర్థించారు.

సభాధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారు ఫ్యాక్టరీ పేసేదిమొంటుపక్షంగా రక్షణనిధికి పదివేల రూపాయిల విలువచేసే అట్టలు యిస్తున్నట్లు ప్రకటించారు. కాని తర్వాత ముఖ్యమంత్రి తన ప్రసంగంలో, ముందు ఫ్యాక్టరీ అభివృద్ధికావాలని, రక్షణనిధికిచ్చే అవకాశం ముందున్నదని చెప్పారు.

—కొరవ 2 వ పేజీలో




